ప్రభాత సమాచారం
https: epaper.
prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ సోమవారం । 21 ఏప్రిల్ 2025 । ■ 11 పేజీలు



11

## నార్నూర్ బ్లాక్ అస్పిరేషనల్ అవార్డుకు ఎంపికైన కలెక్టర్

■ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అవార్డు అందుకోనున్న ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

■ అధికారిక స్మరణం.. అడవి బిడ్డల సంబురం..
■ 44 ఏళ్ల తర్వాత అధికారికంగా ఇంద్రవెల్లి అమరులకు స్వేచ్ఛ నివాళి
■ అమరుల త్యాగలను స్మరించుకున్న ప్రజాప్రతినిధులు
■ తమ వారిని తలుచుకొని కన్నీటిపర్యంతమైన కుటుంబ సభ్యులు..
■ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామన్న మంత్రి సీతక్క
■ అమరవీరుల కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల విలువ గల ట్రైకర్ యూనిట్లను పంపిణీ చేసిన మంత్రి సీతక్క
■ అడవి బిడ్డలు స్వేచ్ఛగా రెక్కలు విచ్చుకుంటున్నారన్నారు..
■ అండగా నిలిచి, దండుగా కదిలిన అడవి బిడ్డలకు తోడు ఉంటా..
■ 'జల్.. జంగల్.. జమీన్..' అంటూ హక్కుల కోసం అసువులు బాసిన అడవి బిడ్డల పోరాటం సదా స్ఫూర్తిదాయకం..
■ జపాన్ పర్యటన నుంచి సందేశం పంపిన సీఎం రేవంత్ రెడ్డి

*-సమగ్ర వార్తలు, దృశ్యమాలిక లోపలి పేజీల్లో*

■ ఇంద్రవెల్లి నుంచి ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

నాలుగున్నర దశాబ్దాల నిర్బంధం తరువాత ఇంద్రవెల్లి స్వేచ్ఛ వాయువులు పీల్చుకొంది.. ఇంద్రవెల్లి అమరుల త్యాగాలను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి తొలిసారిగా సభను అధికారికంగా అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించడంతో అడవి బిడ్డల్లో ఉన్న భయం పోయి స్వేచ్ఛతో తమ వారికి నివాళ్లు అర్పించారు. ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపం వద్ద నెలకొన్న సందడిని చూసి అడవితల్లి పులకరించిపోయింది.. ఇన్నాళ్లు మౌనంగా మూగబోయిన ఇంద్రవెల్లి చిందులేసింది.. 1981 ఏప్రిల్ 20న పోలీసులు జరిపిన కాల్పుల్లో మరణించిన అమరవీరులకు ఆదివారం ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపం వద్ద అధికారికంగా ఆదివాసీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయబద్ధంగా పూజలు చేసి శ్రద్ధాంజలి ఘటించారు. అమరవీరుల కుటుంబ సభ్యులతో పాటు గాయాలపాలైన బాధితులు నివాళులర్పించారు. సంస్మరణకు భారీ సంఖ్యలో గిరిజనులు తరలివచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంద్రవెల్లి అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు.. జపాన్ పర్యటనలో ఉన్న ఆయన ప్రత్యేక సందేశం పంపారు.. అడవి బిడ్డల త్యాగలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. ప్రస్తుతం అడవి బిడ్డలు స్వేచ్ఛగా రెక్కలు విచ్చుకుంటున్నారన్నారు. నాకు అండగా నిలిచి, దండుగా కదిలిన అడవి బిడ్డలకు తోడు ఉంటానని హామీ ఇచ్చారు.





నాలుగు దశాబ్దాల నిర్బంధం బద్దలయిన రోజు ఇది

సీఎం రేవంత్ రెడ్డి

6

# పులకరించిన అడవి తల్లి..

# చిందులేసిన ఇంద్రవెల్లి



### గురజాల కిడ్నీ బాధితులపై ఆరోగ్యశాఖ ఫోకస్

■ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలతో నిమ్స్ వైద్యుల హెల్త్ క్యాంపు -11

### ఘనంగా ఈస్టర్ వేడుకలు





2

### 'గిరి' యువతకు ఉద్యోగ అవకాశాలు

■ ఉద్యోగ, ఉపాధి అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలి
■ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క
■ ఉట్నూర్‌లో హెవీ వెహికిల్ మెటార్ ట్రైనింగ్ ప్రారంభం..

### ఇకపై అన్ని జిల్లాల్లో మహిళా కమాండో బృందాలు

■ తెలంగాలో తొలి మహిళా కమాండో బృందం ఏర్పాటు
■ రాష్ట్ర వ్యాప్తంగా నిర్మల్ ఎస్పీ జానకీ షర్మిలకు అభినందనల వెల్లువ
■ ఇకపై ప్రత్యేక భద్రతా దళంలో మహిళా కమాండోలు



2



11

### క్రీడాకారులకు సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం చేయొద్దు

■ ఆదిలాబాద్ పట్టణంలోని స్పోర్ట్స్ స్కూల్‌ను సందర్శించిన రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేనారెడ్డి



# 'గిరి' యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

- ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలి
- త్వరలో 14వేల అంగన్వాడీ పోస్టుల భర్తీ..
- ఉమ్మడి జిల్లాలో 4వేల పోస్టులు భర్తీ చేస్తాం
- ఐటీడీఏ ఆధ్వర్యంలో టీజీ ఆర్టీసీ హెవీ వెహికల్ మోటార్ ట్రైనింగ్‌ను ప్రారంభించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క



**ఉట్నూర్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

నిరుద్యోగ యువతి, యువకులు బాగా చదువుకొని, ఆయా రంగాల్లో రాణించేందుకు లభించే ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క అన్నారు. ఉట్నూర్ మండల కేంద్రంలోని కేబీ కాంప్లెక్స్‌లో వైటీసీలో గిరిజన నిరుద్యోగులకు ఐటీడీఏ ఆధ్వర్యంలో టీజీ ఆర్టీసీ ఆదిలాబాద్ రీజియన్ సహకారంతో హెవీ వెహికల్ మోటార్ ట్రైనింగ్ ప్రోగ్రాంను ఆదివారం ఎమ్మెల్యే బొజ్జు పటేల్, ఎంపీ నగేష్, ఎమ్మెల్సీ విఠల్, ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా, ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్‌లతో కలిసి మంత్రి సీతక్క జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు 59 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు పేర్కొన్నారు. ఆయా శాఖల్లో ఖాళీపై వివరాలు సేకరించడం జరుగుతుందని, త్వరలో 14వేల అంగన్వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. ఈ నోటిఫికేషన్‌తో ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో 4వేల పోస్టులు భర్తీ చేస్తామన్నారు. ఆర్టీసీని గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆర్టీసీని పూర్వ వైభవంను తీసుకొస్తున్నామన్నారు. హెవీ వెహికల్ మోటార్ ట్రైనింగ్, కంప్యూటర్‌పై టాస్క్ ప్రోగ్రాంలను నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత ఖాళీగా ఉండకుండా చిన్న చిన్న ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకొని అనుకున్న లక్ష్యం వైపు వెళ్లాలని సూచించారు. కష్టపడుతూ కలలను సాధించుకున్న వారి జీవిత చరిత్రలను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు వెళ్లాలన్నారు. చదువు అనేది సముద్రం లాంటిదని, ఎంత నేర్చుకున్న తక్కువేనని, మనలో మనకు నమ్మకం ఉంచుకొని స్వయం ఉపాధి అవకాశాలను సాధిస్తూ భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఉట్నూర్ మండలంలోని దేవుగూడలో గిరిజన ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం హెచ్ డీఎఫ్‌సీ ప్యారి వర్ధన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బెంచిల అందజేత కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. విద్యార్థులతో మాట్లాడారు. మంత్రి సీతక్క రావడంతో గ్రామంలో ప్రజలు సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో మంత్రి సీతక్క పూజలు చేశారు. మంత్రి వెంట ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, పార్టీ నాయకులు, జిల్లా అధికారులు ఉన్నారు.















# భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి

- నూతన ఆర్ఓఆర్ చట్టంతో రైతులకు మేలు
- చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి

**చెన్నూర్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంను ప్రవేశపెట్టిందని, ఇందులో పొందుపరిచిన అంశాలను రైతులు తెలుసుకోవాలని చెన్నూర్ శాసన సభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. ఆదివారం చెన్నూర్ లోని మైనారిటీ ఫంక్షన్ హాల్ భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్‌తో కలిసి మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం ద్వారా హక్కులు, రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, ముటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించినా ముటేషన్ చేసి రికార్డులో నమోదు చేయడం జరుగుతుందని, పాసు పుస్తకాలలో భూమి పటం, భూ సమస్యల పరిష్కారానికి రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని, భూధార్ కార్డుల జారీ, ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు, రైతులకు ఉచిత న్యాయ సహాయం, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణతో పాటు మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ప్రభుత్వం, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అవకాశం వంటి అంశాలను పొందు పర్చడం జరిగిందని తెలిపారు. భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంపై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక మండలాన్ని ఎంపిక చేసి మండలంలోని అన్ని రకాల సమస్యలను తెలుసుకొని నిర్ణీత గడువులోగా పరిష్కరించడం జరుగుతుందని, సంబంధిత పూర్తి వివరాలతో ప్రభుత్వానికి నివేదిక అందించడం జరుగుతుందని తెలిపారు. 30వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండ లాలలో సదస్సులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. మండల కేంద్రంలోని 100 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఇందిరా మహిళా శక్తి పథకం లో భాగంగా చెన్నూర్ మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాస్ రావు, తహశిల్దార్ మల్లికార్జున్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ఇకపై అన్ని జిల్లాల్లో మహిళా కమాండో బృందాలు

**తెలంగాణలో తొలి మహిళా కమాండో బృందం ఏర్పాటు**

**నిర్మల్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ సర్కార్ మరో కీలక ముందడుగు వేసింది. ఇప్పటి వరకు భద్రతా అధికారులుగా పురుష ఆఫీసర్లే ఉండగా.. తాజాగా మహిళా కమాండోలను సిద్ధం చేసింది. రాష్ట్రంలోనే తొలిసారిగా మహిళా కమాండో బృందాన్ని ఏర్పాటు చేసింది సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం. ఈ బృందానికి 'టీం శివంగి'గా నామకరణం చేస్తూ మంత్రి సీతక్క చేతుల మీదుగా ఈ దళాన్ని ప్రారంభించారు. ఆదివారం ఉమ్మడి అదిలాబాద్ జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి సీతక్క తెలంగాణలోని మొట్ట మొదటి మహిళా కమాండో బృందం నిర్మల్ జిల్లాలో ఆరంభిస్తూ.. ఇకపై అన్ని జిల్లాల్లో మహిళా కమాండో బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మహిళా పోలీసుల్లో ఔత్సాహికులకు 45 రోజుల కఠిన శిక్షణనిచ్చి కమాండో బృందాన్ని తయారు చేసినట్టు జిల్లా ఎస్పీ తెలిపారు. బృందంలోని కమాండోలకు ఆయుధాలు, టెక్నాలజీ వంటి తదితర అంశాలపై ప్రత్యేక ట్రైనింగ్ ఇచ్చినట్టు పేర్కొన్నారు. కాగా మహిళలకు అన్ని రంగాల్లో తొలి ప్రాధాన్యత కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను మరోమారు నిలబెట్టుకున్నారని బృంద సభ్యులు తెలియజేశారు. ఇకపై ప్రత్యేక భద్రతా దళంలో మహిళలు కూడా కనిపించనున్నారు.

## లాడ్జీల్లో పోలీసుల తనిఖీలు

**నిర్మల్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ఆదేశాల మేరకు నిర్మల్ పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆయా ప్రాంతాలలో లాడ్జీలను ఆదివారం పోలీసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని పాత బస్టాండ్, కొత్త బస్టాండ్, మంచిర్యాల చౌరస్తా, మంజులాపూర్ ప్రాంతాల్లో గల లాడ్జీలను ప్రత్యేక బృందాలుగా విడిపోయి వారికున్న సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించారు. లాడ్జీల్లో గదులను అద్దెకు తీసుకున్న వారి వివరాలను ఆరా తీశారు.

## ఖానాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

**ఖానాపూర్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని, ఉట్నూర్‌లో ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ నివాసంలో ఆదివారం ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్కకు, స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం వినతి పత్రం అందజేశారు. ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు అభివృద్ధి పనులు, అలాగే పలు సమస్యల గురించి రాజుర సత్యం వివరించారు. మంత్రి సీతక్క స్పందించి ఖానాపూర్ మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని అంతే కాకుండా గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా చూస్తానన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజిద్, పట్టణ అధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నేతలు అభివృద్ధిని మరచి కాలయాపన చేస్తున్నారు

**బీఆర్ఎస్ రజతోత్సవాలను విజయవంతం చేయాలి - బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్**




**మంచిర్యాల, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని మరిచి కాలయాపన చేస్తుందని మాజీ ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ అన్నారు. ఆదివారం నస్పూర్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 16 నెలలు గడుస్తున్నా చేసిందేమి లేదని, ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందన్నారు. ప్రభుత్వ పనితీరుపై విరుచుకుపడ్డారు. అధికారంలోకి వచ్చేందుకు అడ్డగోలు హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రతిపక్షాలను విమర్శించడానికే పరిమితమవుతున్నారన్నారు. బీఆర్ఎస్ హయాంలో 90 శాతం పనులు పూర్తయి ఎన్నికల కోడ్ వల్ల నిలిచిన 10 శాతం పనులు పూర్తి చేసి తామే చేశామంటూ డబ్బాలు కొట్టుకుంటున్నారే తప్ప కొత్తగా చేసిన అభివృద్ధి ఏమి లేదని ఎద్దేవా చేశారు. అభివృద్ధి పనులు చేపట్టకుండా, మాటలతో కాలం గడుపుతున్నారని విమర్శించారు. తిరిగి అధికారం చేపట్టబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. 27న వరంగల్ జిల్లాలో నిర్వహించనున్న రజతోత్సవ సభకు జిల్లా నుంచి నియోజకవర్గానికి మూడు వేల మంది చొప్పున హాజరు కావాలన్నారు.

**మంచిర్యాల అవినీతికి, గుండాయిజానికి అడ్డాగా మారింది**

మంచి మంచిర్యాల నేడు అవినీతికి, గుండాయిజానికి అడ్డాగా మారిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ఆరోపించారు. జిల్లాలో అవినీతి పేరుకుపోయిందని, డబ్బులు ఇవ్వనిదే సామాన్యుడికి పనులు జరగడం లేదన్నారు. జిల్లాలో గుండాయిజం పెట్రేగిపోతుందని, అడ్డుకోవాల్సిన సంబంధిత అధికారులు నాయకులకు భయపడి మిన్నకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వంపై దాడికి దిగుతుందని మండిపడ్డారు. ఈ విషయంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన సీపీ దృష్టి సారించి నివారించేందుకు కృషి చేయాలన్నారు.

**విచ్చలవిడిగా సాగుతున్న ఇసుక, గంజాయి దందా...**

జిల్లాలో విచ్చలవిడిగా ఇసుక అక్రమ రవాణాతో పాటు గంజాయి దందా సాగుతుందని, దీనిని అరికట్టడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ విమర్శించారు. ముఖ్యంగా చెన్నూర్ నియోజకవర్గంలో మైనింగ్, ఇసుక దందాలు శృతిమించాయన్నారు. వందలాది లారీల ఇసుక అక్రమంగా తరలిపోతున్నా అధికారులు కండ్లు మూసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే మైనింగ్ కళాశాల ఏమయ్యిందని నాయకులను ప్రశ్నించారు. మద్యం, గంజాయి, మత్తు పదార్థాల వినియోగం విపరీతంగా పెరిగిపోయిందని, మంచిర్యాల జిల్లా గంజాయి దందాకు అడ్డాగా మారిందన్నారు. ఇంత జరుగుతున్నా దీనిని నివారించాల్సిన అధికారులు పట్టించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. దందాలను అరికట్టడంలో పోలీసు వ్యవస్థ పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజాధనాన్ని దోచుకుంటున్నారన్నారు. విలేకరుల సమావేశంలో నడిపెల్లి విజిత్‌రావు, రాజా రమేశ్, భూమేశ్, సుబ్బయ్య, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సౌకర్యార్థం క్యాంప్

# కార్యాలయం ప్రారంభం

### చెన్నూరు ఎమ్మెల్యే వివేక్..

**మందమర్రి, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని ప్రజల సౌకర్యార్థం సీఈఆర్ క్లబ్ సమీపంలోని బి1 క్యాంప్ కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. పట్టణంలోని క్యాంప్ కార్యాలయంను ఆదివారం ఆయన పార్టీ నాయకులతో కలిసి వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి ఈ కార్యాలయం ఉపయోగపడుతుందన్నారు. పట్టణం అభివృద్ధితో పాటు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. పట్టణ, మండల ప్రజలు క్యాంప్ కార్యాలయం సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# గంగమాత ఆలయంలో అల్లోల పూజలు



**సారంగాపూర్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

చించోలి(బి) గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగమాత ఆలయ విగ్రహ ప్రతిష్టాపన ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వేద పండితులు గంగా మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను మంత్రిగా ఉన్న సమయంలో ఆలయ నిర్మాణానికి రూ. 12 లక్షలు మంజూరు చేశామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా అధ్యక్షులు నల్లవెంకట్ రామ్ రెడ్డి, మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, ఆలూరు సొసైటీ చైర్మన్ మాణిక్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అహ్మద్ ముక్తార్ తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేయండి



**చెన్నూర్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

ఈనెల 27న వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో జరుగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని చెన్నూరు నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్చార్జి డా.రాజా రమేష్ కోరారు. మండలంలోని అందుగులపేటలో సందర్భంగా ఆదివారం చలో వరంగల్ కరపత్రాలను విడుదల చేసి గోడ ప్రతులను అంటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు, అనేక హామీలతో అధికారం చేపట్టి 18 నెలలు గడిచినప్పటికి గ్యారంటీలు, హామీల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరిట ప్రచారం చేసుకుంటున్నప్పటికి ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు ఈ మహాసభల్లో భవిష్యత్ ఆందోళన కార్యక్రమాల కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ప్రతి గులాబీ కార్యకర్త ఈనెల 27న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బడికల సంపత్, మాజీ వైస్ ఎంపీపీ లౌడం రాజ్ కుమార్, మండల మహిళా అధ్యక్షురాలు మేకల పుష్పలత, నాయకులు జె. గౌతమ్, చిప్పకుర్తి అఖిల్ పాల్గొన్నారు.



## పేద ముస్లింలకు న్యాయం

# చేయడానికే వక్ఫ్ సవరణ చట్టం

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్

**మంచిర్యాల, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డ్ సవరణపై కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నాయని బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు. ఆదివారం బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు రఘునాథ్ వెరబెల్లితో కలిసి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డును ప్రక్షాళన చేయాలని, వక్ఫ్ ఆస్తులు పేద ముస్లింలకు దక్కాలనే ఉద్దేశంతో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు తీసుకువస్తే దానిపై కాంగ్రెస్, ఎంఐఎంలు ఇతర ప్రతిపక్ష పార్టీలు తమ స్వలాభం కోసం బిల్లు పై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఇన్ని రోజులు వక్ఫ్ ఆస్తుల పేరుతో కొన్ని సంపన్న ముస్లిం పెద్దలు అవినీతికి పాల్పడి ఆస్తులను దోచుకున్నారన్నారు. మోదీ ప్రభుత్వం వక్ఫ్ ఆస్తులు ముస్లింలలో పేదలకు, వెనుకబడిన ముస్లింలకు చెందాలనే ఉద్దేశంతో ఈ వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదం పొందేందుకు కృషి చేశారని తెలిపారు. ముస్లింలు ఎవరు కూడా వక్ఫ్ పై తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని, వక్ఫ్ ఆస్తులు అందరికీ అందుబాటులో ఉండేలా మోదీ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు పట్టి వెంకట కృష్ణ, కొయ్యల ఎమాజీ, గాజుల ముఖేష్ గౌడ్, తాజ్ ఖాన్, ఎనగందుల కృష్ణ మూర్తి, అమిరిశెట్టి రాజు, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, మాసు రజిని, అక్కల రమేష్, రాకేష్ రెన్వ, బూర్ల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# నిద్రిస్తున్న మహిళ మెడలో నుంచి గొలుసు చోరీ

### 24 గంటల్లో చోరీ కేసును ఛేదించిన పోలీసులు

**మంచిర్యాల, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ లో మహిళ మెడ నుంచి మూడు తులాల బంగారు గొలుసు, మరో వ్యక్తి నుండి మొబైల్ ఫోన్ ను దొంగిలించిన ఘటన ఆదివారం కలకలం రేపింది. రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హనుమాన్‌నగర్‌లో జరిగిన ఘటనపై సమాచారం తెలుసుకున్న రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ భాస్కర్ చైన్ స్నాచింగ్ కేసును సీరియస్ గా తీసుకున్నారు. కమిషనర్ ఆదేశాలతో బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ రంగంలోకిదిగి 24 గంటల వ్యవధిలోనే కేసును చేధించారు. రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ మాట్లాడుతూ ఆదివారం తెల్లవారుజామున రామకృష్ణాపూర్ లోని హనుమాన్ నగర్ కాలనీలో బుర్ర రాజేంద్ర ప్రసాద్ అనే వ్యక్తి నిద్రిస్తున్న సమయంలో పక్కన ఉన్న మొబైల్ ఫోను, ఆ ఇంటి ఎదురుగా మరొక ఇంట్లో కిటికీ పక్కన నిద్రిస్తున్న ఇరుముళ్ల శరణ్య అనే మహిళ మెడలో ఉన్న మూడు తులాల పుస్తెలతాడు తెంచుకొని బైక్‌పై నిందితుడు పరారైనట్టు తెలిపారు. చైన్ స్నాచింగ్ జరిగిన సమాచారం తెలిసిన వెంటనే నిందితుడి కోసం పోలీసు సిబ్బందితో బృందాలుగా ఏర్పడి గాలింపు ఉమ్మరం చేసినట్లు తెలిపారు. సీసీ కెమెరాల పుటేజిల్లో పరిశీలించినట్లు తెలిపారు. ఎఫ్.జెడ్.ఎస్ బైక్ పై వెళుతున్న దొంగను గుర్తించినట్లు పేర్కొన్నారు. వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో సింగరేణి ఏరియా హాస్పిటల్ చౌరస్తా వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. గోదావరిఖని కాకతీయ కాలనీకి చెందిన గుంజ ఇమాన్యుల్‌గా గుర్తించినట్లు తెలిపారు. గతంలో ఇతని పై గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో దొంగతనం కేసు నమోదు అయినట్లు తెలిపారు. నిందితుడి నుండి మొబైల్ ఫోన్‌తో పాటు బంగారు ఆభరణం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. 24 గంటల వ్యవధిలోనే కేసును చేధించిన మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్, కాసిపేట, ఎస్సైలు రాజశేఖర్, ప్రవీణ్, క్రైమ్ బ్రాంచ్ సిబ్బంది జంగు రాకేష్ మహేష్, వెంకటేష్, సీసీఎస్ సిబ్బంది శ్రీనివాస్, సతీష్‌లను ఏసీపీ అభినందించారు.




# యువకుడి ఇంటి ముందు ధర్నా

**మందమర్రి, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

యువకుడు వేధిస్తున్నాడంటూ హిజ్రాలు అతడి ఇంటి ముందు ఆందోళనకుదిగారు. మంచిర్యాల జిల్లా మందమర్రి మొదటి జోన్‌లో ఉండే అజయ్ తనను గత కొంత కాలంగా ప్రేమ పేరుతో పెళ్లి చేసుకోవాలని, ఫొటోలు, వీడియోలు తీసి వేధిస్తున్నాడని చందన అనే హిజ్రా వాపోయింది. వీడియో కాల్ చేసి డబ్బులు అడుగుతున్నాడని, ఇవ్వకపోతే రైలు కిందపడి చనిపోతానంటూ బెదిరిస్తున్నాడని చెప్పింది. కాగా అజయ్‌ను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు.



## ఘనంగా ఈస్టర్ వేడుకలు

**మందమర్రి, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
యేసు క్రీస్తు ప్రభువు పునరుత్థానం చేసిన మహెూన్నత రోజు ఈస్టర్ అని, క్రైస్తవులు పునరుత్థాన శక్తితో ఆధ్యాత్మికంగా పునీతులు కావాలని క్రైస్తవ మత పెద్దలు ఉద్బోధించారు. పట్టణంలోని అన్ని చర్చిలలో ఆదివారం ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సియస్ఐ చర్చిలో ఈస్టర్ వేడుకలు ఉదయం ఉమేన్స్ ప్రెసిడెంట్ సంధ్య జేర్మీయా, సెక్రెటరీ రీటా మధుసూదన్‌ల ఆధ్వర్యంలో సిలువ వెలుగింపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పాస్టర్ రెవరెండ్ జేర్మీయా ప్రత్యేక ఈస్టర్ ప్రార్థనలు, ఆరాధనలు నిర్వహించారు. క్రీస్తు సందేశాన్ని భక్తులకు అందించారు. శుభ శుక్రవారం రోజున శిలువ శ్రమను, శిలువ మరణంను అనుభవించి, మూడవ దినము ఆదివారం నపునరుత్థానము అయ్యారని అన్నారు. ఆయన తన రక్తముతో పాపాలను కడిగి క్షమాగుణాన్ని అందించారన్నారు. క్రీస్తు చూపిన మార్గములో శాంతి, సహనం, పరస్పర సహకార గుణాలతో అన్ని వర్గాలు జీవించాలన్నారు.కార్యక్రమంలో సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**నిర్మల్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
టీఎస్ఆర్ జెసి గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ప్రవేశ పరీక్షకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా గురుకుల పాఠశాలల కన్వీనర్ సోఫినార్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ డేనియల్ ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఎంపీసీ బైపిసి ఎంఈసి కోర్సులు ప్రవేశాల కోసం ఈనెల 23 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పరీక్షలో మెరిట్ ఆధారంగా విద్యార్థులకు సీట్ల కేటాయింపు ఉంటుందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు. ప్రతి కోర్సులు 40 సీట్లు ఉంటాయని ప్రభుత్వ రిజర్వేషన్ కేటగిరీలో ఇంటర్ ప్రవేశాలు కల్పించి నాణ్యమైన విద్య మంచి భోజనం పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విధంగా గురుకుల పాఠశాలలో నిర్వహించబడతాయని ఆయన తెలిపారు.

## ప్రారంభమైన ఓపెన్ పరీక్షలు

**నిర్మల్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాలో సార్వత్రిక విద్యాశాఖ ఆధ్వర్యంలో ఓపెన్ ఇంటర్ పదవ తరగతి పరీక్షలు ఆదివారం ప్రారంభమయ్యాయి. జిల్లా కేంద్రంలో మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా 464 మంది విద్యార్థులకు గాను 382 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు విద్యాశాఖ అధికారి రామారావు, పరీక్షల సహాయ కమిషనర్ పరమేశ్వర్ తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పరిశీలించారు.

## నేటి నుంచి జొన్నల
## టోకెన్ల పంపిణీ

**కుభీర్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
పీఎసీఎస్ లో సోమవారం నుంచి జొన్నల కొనుగోళ్లకు సంబంధించిన టోకన్స్ రైతులకు పంపిణీ చేయనున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ రేకుల గంగా చరణ్, సీఈవో క్రాంతి కుమార్ ప్రకటనలో తెలిపారు.వ్యవసాయ విస్తీర్ణాధికారుల వద్ద ఆన్లైన్ చేయించిన జొన్న పంట సర్వే నంబర్ పట్టాపాస్ బుక్, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్, తీసుకొని వ్యవసాయ మార్కెట్ కార్యాలయానికి రావాలని తెలిపారు. టోకెన్స్ సోమవారం నుంచి గురువారం వరకు మాత్రమే జారీ చేయబడతాయి అన్నారు.

# గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్





**నిర్మల్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
జిల్లా వ్యాప్తంగా మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల్లో 6, 7,8,9వ తరగతుల్లో ఏర్పడిన విద్యార్థుల ఖాళీలను భర్తీ చేసేందుకు ఆదివారం జిల్లాలోని నాలుగు పరీక్ష కేంద్రాల్లో ప్రవేశ పరీక్షను ఏర్పాటు చేశారు. నిర్మల్‌లోని జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన గురుకుల ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రంలో గల వసతులను ఆయన పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో సరైన లైటింగ్, మరుగుదొడ్లు, త్రాగునీరు, తదితర వసతులు సక్రమంగా ఉన్నాయో లేదో ఆయన పరిశీలించారు. ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈ పరీక్షకు సంబంధించి మొత్తం 808 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 721 మంది విద్యార్థులు హాజరైనట్లు అధికారులు తెలిపారు. ఈ పరీక్ష కేంద్ర తనిఖీలో డిఈఓ రామారావు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, డిసిఓ గీత, పర్యవేక్షకులు రమణారెడ్డి, సిఎస్ దశరథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ మార్గ్ అధ్యక్షుడిగా గంగాధర్



**నిర్మల్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
ఎన్టీఆర్ మార్గ్ డెవలప్మెంట్ అండ్ వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం ప్రియదర్శిని నగర్ లోని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికకు ఎన్నికల అధికారిగా మారెడ్డి శ్రీనివాస్, గోండ శంకర్ తోడిశెట్టి పరమేశ్వర్‌లు ఉన్నారు. మూడవసారి కాలనీ కమిటీ అధ్యక్షులుగా భూసారపు గంగాధర్ ఎన్నికైనట్లు ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా శివరాం వెంకటేష్, కోశాధికారిగా చిటిమల సదయ్య ఉపాధ్యక్షులుగా ద్యాగ లక్ష్మీరాజు, జాయింట్ సెక్రెటరీగా సాయినాథ్‌లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన సభ్యులను ఘనంగా సన్మానించారు.

## ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల కమిటీ ఎన్నిక

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల నూతన కమిటీని ఆదివారం డిపో ఆవరణలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా మల్లేశం, కార్యదర్శిగా దివాకర్, ఉపాధ్యక్షులుగా పాషా, ప్రభాకర్ రావు, లింగయ్య, సహాయ కార్యదర్శులుగా మహబూబ్, మోహన్, భూమన్న, కోశాధికారిగా టీ.ఎం సింగ్, ప్రచార కార్యదర్శిగా ఆరిఫ్ అలీలను ఎన్నుకున్నారు. ఎన్నికలు ఉద్యోగుల రాష్ట్ర సహాయ కార్యదర్శి రామచందర్, రీజినల్ అధ్యక్షుడు హనుమంతరావు, రీజినల్ ముఖ్య సలహాదారుడు సత్యనారాయణ, ఆర్గనైజేషన్ సెక్రటరీ నర్సింగ్ పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని పలువురు అభినందనలు తెలిపారు.





### రజతోత్సవ సభకు
## సైనికుల్లా తరలి రావాలి
### మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

**మంచిర్యాల, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, రానున్న రోజుల్లో వందశాతం మళ్లీ బీఆర్ఎస్ పార్టీయే అధికారంలోకి వస్తుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. ఆదివారం క్యాతన్‌పల్లిలోని తన నివాసంలో నియోజకవర్గ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో జరుగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభకు సంబంధించి నాయకులకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గంలో పార్టీని పటిష్టంగా నిర్మించాలని, శాశ్వత విజయం కోసం ప్రతిఒక్క కార్యకర్త కృషి చేయాలని సుమన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ డా.రాజరమేష్, పట్టణ అధ్యక్షుడు సుదర్శన గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పెద్దపీట

### ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు - దండేపల్లిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



**మంచిర్యాల, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంచిర్యాల జిల్లా ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. ఆదివారం హాజీపూర్, దండేపల్లి గ్రామాల్లో మార్క్‌ఫెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రైతులతో కలిసి ప్రారంభించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశారని అన్నారు. ఆరు గాలం కష్టపడి పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిం దన్నారు. మొక్కజొన్నకు రూ.2,225 లను గి ట్టుబాటు ధర కల్పించిందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా తూ కంలో జాగ్రత్తలు పాటిస్తూ రైతు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో క్రయవిక్రయాలు జరిపేందుకు పటిష్ట చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రబీ సీజన్‌కు సంబంధించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవడం వల్ల దళారి వ్యవస్థ నుంచి రైతులకు నష్టం వాటిల్లకుండా ఉంటుందని అన్నా రు. లక్షట్ పేట్, దండేపల్లి లో 1461 ఎకరాలు, జన్నారం 860, హాజీపూర్లో 395, మొత్తంగా 3671 ఎకరాలలో మొక్కజొన్న సాగు జరుగుతుం దన్నారు. హాజీపూర్, మండలాలలో మొక్కజొన్న పండించే రైతులకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## గజ్జలమ్మ దేవికి పూజలు

**కుంటాల, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని గజ్జలమ్మదేవి ఆలయంలో ఆదివారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. గజ్జలమ్మ, ముత్యాలమ్మ, మహాలక్ష్మి అమ్మవార్లకు అభిషేకం, అలంకరణ, అర్చన, హారతి నిర్వహించారు. అనంతరం నిర్వ హించిన పల్లకీ సేవలో భక్తులు పాల్గొన్నారు. మహారాష్ట్రలోని ముంబై, నాందేడ్, ధర్మాబాద్, బోకర్, ఇస్లాపూర్ హిమాయత్ నగర్, అప్పారా వుపేట్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధి కసంఖ్యలో వచ్చారు. తలనీలాలు, ఎత్తు బంగారం (బెల్లం), బోనాలు సమర్పించి మొక్కు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదం పంపిణీ చేశారు.





## భరత నాట్యంలో గిన్నిస్
# వరల్డ్ రికార్డు హర్షణీయం

**నిర్మల్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
భారత ఆరట్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన భరత నాట్య ప్రదర్శనల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి గిన్నిస్ వరల్ రికార్డ్ నెలకొల్పిన నాట్య బృందం వారిని బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆదివారం వారు అభినందించారు. నిర్మల్ జిల్లా నృత్యమాల నాట్య అకాడమీలో గురువు అంజలిఆధ్వర్యంలో శిక్షణ పొంది జాతీయ, రాష్ట్ర స్థాయిలో పాల్గొని అవార్డులు పొందడం హర్షణీయమని కొనియాడారు. చదువుతోపాటు కళా నైపుణ్యాల్లో రాణించాలని అన్నారు. ఇందులో ఎంపీ గోడం నగేష్, ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ సర్పంచ్ ముత్యం రెడ్డి తదితరులున్నారు.

## అంబేద్కర్ ఆశయ
# సాధనకు కృషి చేయాలి
### మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

**బెజ్జూర్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం ఎలుకపెల్లి(బి) గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే కోనేరు. కోనప్ప ఆదివారం రాత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు అందరు కృషి చేయాలని కోరారు. సమ సమాజ నిర్మాణానికి అంబేద్కర్ చేసిన అభినందించారు. వచ్చే నెల 12న సిర్పూర్ (టి) మండలం నాగమ్మ చెరువులో అంబేద్కర్ విగ్ర హాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. బెజ్జూర్ మండలంలో రూ.25 లక్షలతో ఎస్సీ కమ్యూ నిటీ హాల్, రూపాయలు 10 లక్షలతో అంబేద్కర్ భవన్ నిర్మించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ గురువు గౌతమ్ చీకటియ, శరన్ దేరో, అంబేద్కర్ సంఘం తాలుక నాయకులు జనార్ధన్, కాంగ్రెస్ నాయకులు పుల్లూరి స తీష్, జావిద్ అలీ, బెజ్జూర్ మండలం సంఘం అధ్యక్షులు పోచం, అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్య క్షులు రాజారామ్, తులసి రామ్ పాల్గొన్నారు.

## దర్శనం కోసం వచ్చి
# ప్రమాదానికి గురయ్యారు!

**సారంగాపూర్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
నిజామాబాద్ నుండి నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని ప్రసిద్ధ శ్రీ అడెల్లి పోచమ్మ ఆలయ దర్శనం కోసం వచ్చి తిరిగి వెళుతుండగా ఓ వాహనం బోల్తా పడింది. నర్సాపూర్ (జి) పరిధిలోని అటవీ ప్రాంతంలో సుప్రో వాహనం బోల్తా పడగా ఎవరికి ఎలాంటి హాని జరగలేదు. ఈ మేరకు అందిన ఫిర్యాదు ఆధారంగా నర్సాపూర్(జి)ఎస్ఐ సాయికిరణ్ కేసు నమోదు చేశారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చిన వారికి గాయాలు కాకపోగా, వాహనం మాత్రం కొంత మేర దెబ్బతింది.



# సీఎస్ఐ చర్చిలో ఘనంగా ఈస్టర్ వేడుకలు

**మందమర్రి, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
ఏసు క్రీస్తు ప్రభువు పునరుత్థానం చేసిన మహోన్నత రోజు ఈస్టర్ అని, క్రైస్తవులు పునరుత్థాన శక్తితో ఆధ్యాత్మికంగా పునీతులు కావాలని క్రైస్తవ మత పెద్దలు ఉద్బోధించారు. పట్టణంలోని అన్ని చర్చిలలో ఆదివారం ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సియస్ఐ చర్చిలో ఈస్టర్ వేడుకలు ఉదయం ఉమేన్స్ ప్రెసిడెంట్ సంధ్య జెర్మీయా, సెక్రెటరీ రీటా మధుసూదన్ ల ఆధ్వర్యంలో సిలువ వెలుగింపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పాస్టర్ రెవరెండ్ జెర్మీయా ప్రత్యేక ఈస్టర్ ప్రార్థనలు, ఆరాధనలు నిర్వహించారు. క్రీస్తు సందేశాన్ని భక్తులకు అందించారు. శుభ శుక్రవారం రోజున శిలువ శ్రమను, శిలువ మరణమును అనుభవించి, మూడవ దినము ఆదివారం నపునరుత్థానము అయ్యారని అన్నారు. ఆయన తన రక్తముతో పాపాలను కడిగి క్షమా గుణాన్ని అందించారనీ ఆన్నారు. క్రీస్తు చూపిన మార్గములో శాంతి, సహనం, పరస్పర సహకార గుణాలతో అన్ని వర్గాలు జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా గురుకులాల ప్రవేశపరీక్ష

**నిర్మల్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్లకు విద్యార్థులతో భర్తీ చేసే గురుకులాల ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది, గురుకుల పాఠశాలలో ఆరు ఏడు ఎనిమిది తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఉదయం 10 గంటల నుంచి 12:30 వరకు పట్టణంలోని వివిధ పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు, ఈ పరీక్షా కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు సలహాలు అందించారు, ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి రామారావు డిసిఓ రజిత గురుకుల పాఠశాల సిబ్బంది ఉన్నారు.



# ఆధ్యాత్మిక మార్గంతోనే ప్రశాంతత



### ఆదిలబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
నియోజకవర్గంలో ఆలయాల నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. జైనథ్ మండలం పెండల్‌వాడలో శ్రీ మహాశక్తి మైసమ్మ తల్లి ఆలయం ప్రవేశ మహోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి ప్రత్యేక పూజాది కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు. ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ...మైసమ్మ తల్లి ఆలయాన్ని గ్రామస్తులంతా ఐక్యంగా ఉండి అభివృద్ధి చేసుకోవడం హర్షణీయమని అన్నారు. ఆధ్యాత్మిక మార్గంలో పయనిస్తూ, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఆలయాల నిర్మాణాలకు తమ వంతు సహకారం ఉంటుం దని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు అశోక్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, రాందాస్, ప్రవీణ్, వెంకన్న, ఉల్లాస్ రెడ్డి బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రంగనాయక ఆలయ
# అభివృద్ధికి కృషి చేస్తా
### ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు

**బెజ్జూర్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండల కేంద్రంలోని పురాతన రంగనాయక ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. ఆదివారం బెజ్జూర్ మండల కేంద్రంలోని రంగనాయక ఆలయాన్ని ఎమ్మెల్యే హరీష్ బాబు, ఆయన సతీమణి శివాని సందర్శించారు. రంగనాయక ఆలయంలో ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీమద్విరాట్ పోతు లూరి వీరబ్రహ్మేంద్రస్వామి, శివాలయం, హనుమాన్ ఆల యాల్లో మొక్కులు చెల్లించుకున్నారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే పాల్వాయి రాజ్యలక్ష్మి, మాజీ ఎంపీపీ మనోహర్ గౌడ్ మాజీ సర్పంచులు ఎస్సీ ఉల్లా ఖాన్, రాకేష్, సింగిల్ విండో డైరెక్టర్ తెలి బాపూ, బీజేపీ నాయకులు బాలకృష్ణ, సామల తిరుపతి, సంతోష్, తిరుపతి మహేష్, శ్యాం సుందర్, రమేష్ రాజారామ్ పాల్గొన్నారు.

# భూభారతి గురించి రైతులు తెలుసుకోవాలి



### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**జైపూర్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపరిచిన అంశాలను రైతులు తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జైపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి నూతన ఆర్.ఓ. ఆర్. చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఎంఎల్ఏ గడ్డం వివేక్ వెంకట స్వామితో కలిసి మాట్లాడారు. ప్రభు త్వ ఆదేశాల మేరకు ఒక మండలాన్ని ఎంపిక చేసి మండలంలోని అన్ని రకాల సమస్యలను తెలుసుకొని నిర్ణీత గడువులోగా పరిష్కరించడం జరుగుతుందని, సంబంధిత పూర్తి వివరాలతో ప్రభుత్వానికి నివేదిక అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలాలలో సదస్సులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుం దని, ఇందు కొరకు కార్యచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. ఎంపిక చేసిన మండలంలో జూన్ 2వ తేదీ వరకు సమస్యల పరిష్కరించి, మిగిలిన మండలాలలోని సమస్యల ను గుర్తించి ఆగస్టు 15వ తేదీ లోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, సర్వే ప్రక్రియలో సంబంధిత సర్వేయర్లు, ఇతర అధికారుల నియామకంపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గ్రామస్థాయిలోని సమస్యలపై పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీకరించి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని, రైతులకు పట్టాభూమి, లావుని పట్టా, ఇతర రకాల భూములకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వ ఆదేశాలు, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, టైటిల్, పొసెషన్ సంబంధిత సమస్యలు, కోర్టులో కొనసాగుతున్న కేసులను మినహాయించి మిగిలిన వాటిని పరిష్కరించడం జరుగుతుం దని తెలిపారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందజేశారు. అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, ఆర్డీవో శ్రీనివాస్ రావు, తహశిల్దార్ వనజా రెడ్డి, పంచాయితీ అధికారి శ్రీపతిబాబు పాల్గొన్నారు.








- అధికారిక స్మరణం.. ఆదివాసీల సంబురం
- 44 ఏళ్ల తర్వాత అధికారికంగా ఇంద్రవెల్లి అమరులకు స్వేచ్ఛ నివాళి
- అమరుల త్యాగలను స్మరించుకున్న ప్రజాప్రతినిధులు
- తమ వారిని తలుచుకొని కన్నీటిపర్యంతమైన కుటుంబ సభ్యులు..
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామన్న మంత్రి సీతక్క
- అమరవీరుల కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల విలువైన ట్రైకర్ యూనిట్లను పంపిణీ చేసిన మంత్రి సీతక్క..
- అడవి బిడ్డలు స్వేచ్ఛగా రెక్కలు విచ్చుకుంటున్నారన్నారు..
- అండగా నిలిచి, దండుగా కదిలిన అడవి బిడ్డలకు తోడు ఉంటా..
- 'జల్.. జంగల్.. జమీన్..' అంటూ హక్కుల కోసం అసువులు బాసిన అడవి బిడ్డల పోరాటం సదా స్ఫూర్తిదాయకం..
- జపాన్ పర్యటన నుంచి సందేశం పంపిన సీఎం రేవంత్ రెడ్డి

## ఇంద్రవెల్లి అమరులకు సీఎం రేవంత్ రెడ్డి నివాళులు



సీఎం రేవంత్ రెడ్డి ఇంద్రవెల్లి అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. అడవి బిడ్డల త్యాగలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పేర్కొన్నారు. 4 దశాబ్దాల నిర్బంధం బద్దలయిన రోజు ఇదని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం అడవి బిడ్డలు స్వేచ్ఛగా రెక్కలు విచ్చుకుంటున్నారన్నారు. నాకు అండగా నిలిచి, దండుగా కదిలిన అడవి బిడ్డలకు తాను ఎల్లప్పుడూ తోడు ఉంటానని హామీ ఇచ్చారు. తన విజయం కోసం ఇంద్రవెల్లి కొండల్లో దండుగా కదిలిన ఆదివాసీలకు అన్నగా, ఆత్మీయులకు దన్నుగా ఉండాలని తాను నిర్ణయం తీసుకున్నానని పేర్కొన్నారు. 'జల్.. జంగల్.. జమీన్..' అంటూ హక్కుల కోసం అసువులు బాసిన అడవి బిడ్డల పోరాటం సదా స్ఫూర్తిదాయకం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.



### మాట నిలుపుకొన్న ముఖ్యమంత్రి : ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

గతంలో అమరవీరులకు నివాళులర్పించాలంటే ఎన్నో ఆంక్షలు ఉండేవి. కొట్లాడి సాధించుకున్న స్వరాష్ట్రంలోనైనా పరిస్థితి మారుతుందేమోనని ఆశించాం. కానీ పదేళ్లలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడు పట్టించుకోలేదు. పీసీసీ ప్రెసిడెంట్ హోదాలో ఇంద్రవెల్లిలో పర్యటించిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే ఇచ్చిన మాట ప్రకారం ఇంద్రవెల్లిలో స్మృతి వనానికి రూ.కోటి కేటాయించారు. అదే విధంగా 15 మంది అమరవీరుల కుటుంబసభ్యులను గుర్తించి వారిలో కొంత మందికి సాయమందించాం. ఇంకా ఉన్నారని తెలుస్తోంది. వారిని సైతం అధికారికంగా గుర్తించి సాయం అందించేలా చూస్తాం.

(ఇంద్రవెల్లి నుంచి ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

నాలుగున్నర దశాబ్దాల నిర్భంధం తరువాత ఇంద్రవెల్లి స్వేచ్ఛ వాయువులు పీల్చుకొంది.. ఇంద్రవెల్లి అమరుల త్యాగాలను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి తొలిసారిగా సభను అధికారికంగా అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించడంతో అడవి బిడ్డల్లో ఉన్న భయం పోయి స్వేచ్ఛతో తమ వారికి నివాళ్లు అర్పించారు. ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపం వద్ద నెలకొన్న సందడిని చూసి అడవితల్లి పులకరించిపోయింది.. ఇన్నాళ్లు మౌనంగా మూగబోయిన ఇంద్రవెల్లి చిందులేసింది.. ఆదివారం మండలంలోని హిరాపూర్ గ్రామ సమీపంలో ఉన్న అమరవీరుల స్మారక స్థూపం వద్ద అసువులు బాసిన అమరవీరులకు ప్రజాప్రతినిధులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు ఇంద్రవెల్లి అమరవీరుల కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల విలువ గల ట్రైకర్ యూనిట్లను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అమరవీరుల సంస్మరణ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివాసులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరలోనే ఒక కమిటీ ఏర్పాటు చేసి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఆనాడు మరణించిన ఆదివాసి వీరులు తమ సొంత ప్రయోజనాలు కాకుండా జాతి ప్రయోజనాల కోసం పోరాటం చేశారన్నారు. వారి త్యాగాలను రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తూ, గుర్తించి 44 ఏళ్ల తర్వాత అధికారికంగా సంస్మరణ సభ నిర్వహించడం అభినందనీయమన్నారు. గుర్తించలేని మిగతా కుటుంబాలను కూడా ఐటీడీఏ పీఓ ఆధ్వర్యంలో త్వరలోనే ఒక కమిటీ వేసి వారికి కూడా గుర్తించి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. అంతకుముందు ఏప్రిల్ 20, 1981లో పోలీసు కాల్పుల్లో అమరులైన వీరులకు ఆదివాసీ గిరిజనులు ఘనంగా నివాళులర్పించారు. గోండు గూడ నుండి ప్రారంభమైన ర్యాలీ మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద చేరుకొని ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయబద్ధంగా పూజలు చేసి శ్రద్ధాంజలి ఘటించారు. అమరవీరుల కుటుంబ సభ్యులతో పాటు గాయాలపాలైన బాధితులు నివాళులర్పించారు. వారి త్యాగాలను కొనియాడారు. సంస్మరణకు భారీ సంఖ్యలో గిరిజనులు తరలివచ్చారు. అమరవీరుల స్తూపం ఎదుట ఎరుపురంగుతో రెండు జెండాలను ఆవిష్కరించారు. మంత్రి సీతక్క, ఎంపీ నగేష్, ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ మహాజన్, ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా, అడిషనల్ కలెక్టర్ యువరాజ్, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్, ఎమ్మెల్యే బొజ్జు పటేల్, ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యే కోవలక్ష్మి, సోయం బాపురావు, ఆత్రం సక్కు, ఆత్రం సుగుణ, తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు గణేష్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు బాపురావు, రాష్ట్ర కార్యదర్శి నగేశ్, అమరవీరుల ఆశయ సాధన సమితి అధ్యక్షుడు నాగోరావు, బారిక్‌రావ్, నాయకుడు జుగాదిరావ్, తుడుందెబ్బ మండల అధ్యక్షుడు జుగ్నాక్ భారత్, మెస్రం నాగ్‌నాథ్, తదితరులు పాల్గొన్నారు. సభలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గట్టి పోలీసు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**తొడసం కట్టికి ఘన నివాళి...**

1981 ఏప్రిల్ 20న ఇంద్రవెల్లిలో జరిగిన సభకు సారథ్యం వహించిన తుమ్మగూడకు చెందిన తొడసం కట్టి స్మారక జెండా వద్ద గ్రామస్తులు నివాళులర్పించారు. అంతకుముందు తుమ్మగూడ నుంచి సంప్రదాయ వాయిద్యాలతో రాంనగర్ చౌక్ వద్ద ఉన్న స్మారక జెండావద్దకు వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. తొడసం కట్టి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మగూడ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# పులకరించిన అడవి తల్లి..

# చిందులేసిన ఇంద్రవెల్లి





## కారును ఢీకొన్న లారీ
## పలువురికి తీవ్ర గాయాలు

**దిలావర్‌పూర్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
దైవ దర్శనానికి వచ్చిన భక్తులు రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఘటన ఆదివారం జగిత్యాల రూరల్ మండలంలో జరిగింది. స్థానికులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నిర్మల్ జిల్లా దిలావర్పుర్కు చెందిన కడెం శ్రీరాం, ల్యాండ్రి మున్నా, దన్నూరి ప్రణీత్, కారెపు రుషి, కడెం విశ్వంత్, భూమేశ్, రిషికరుణ్, నిమ్మల నర్సయ్య, కారే మధు ఆదివారం కొండగట్టు దైవ దర్శనానికి వచ్చారు. అక్కడి నుంచి ధర్మపురి పుణ్యక్షేత్రానికి వెళ్లారు. తిరుగుప్రయాణంలో జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న లారీ కారును ఢీకొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న తొమ్మిది మందికి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను 108లో జగిత్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కొంతమంది పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తరలించారు. రూరల్ ఎస్సై సధాకర్ కేసు విచారణ చేపట్టారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**ముథోల్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
భైంసా-నిర్మల్ జాతీయ రహదారిపై తిమ్మాపూర్ గ్రామ సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని మహిళ మృతి చెందినట్లు ఎస్సై శంకర్ తెలిపారు. జాతీయ రహదారిపై గుర్తు తెలియని మహిళను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందింది. మహిళకు 40 నుంచి 45 ఏళ్ల వయస్సు ఉంటుందని, చేతిపై నేతాజీ అని పచ్చబొట్టు రాసి ఉందని, ఎరుపురంగు చీర ధరించి ఉందన్నారు. మృతదేహాన్ని భైంసా ఏరియా ఆసుపత్రి పోస్టుమార్టం గదిలో భద్రపరిచినట్లు తెలిపారు. ఎవరైనా గుర్తిస్తే భైంసారూరల్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## పురుగుల మందు తాగి
## మహిళ బలవన్మరణం

**బెజ్జూర్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**



కుటుంబ కలహాలతో పురుగుల మందు సేవించి మహిళ ఆత్మహత్యకు పాల్పడినట్లు బెజ్జూర్ ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం బెజ్జూర్ మండల కేంద్రానికి చెందిన సుంకరి లక్ష్మి (58) అనే మహిళ శనివారం రాత్రి పురుగుల మందు తాగి అపస్మారకస్థితికి చేరుకుందన్నారు. అది గమనించిన కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌లో కాగజ్‌నగర్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలోనే మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ కలహాల కారణంగానే, సుంకరి లక్ష్మి పురుగుల మందు సేవించి మృతి చెందినట్లు మృతురాలి భర్త సుంకర పురుషోత్తం ఆదివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## గుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్య

**జైనథ్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
భోరజ్ మండలం పెన్‌గ సమీపంలోని డొల్లార గ్రామ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్యకు గురైనట్లు జైనథ్ ఎస్సై పురుషోత్తం తెలిపారు. మృతుని వయస్సు 30 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉంటుందని, ఛాతి భాగంలో కత్తితో పొడవడంతో శరీరంలోని పేగులు బయటకు వచ్చాయన్నారు. ముఖం గుర్తుపట్టకుండా బండరాయితో కొట్టినట్లు ఉందన్నారు. మహారాష్ట్రవాసిగా అనుమానిస్తున్నామన్నారు. ఎక్కడో హత్య చేసి ఇక్కడ పడేసి ఉండవచ్చని ఎస్సై వివరించారు.

# అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

**నిర్మల్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**




అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలో ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. పెట్రోల్ బంక్లు, షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్లలో పోస్టర్లు అతి కించారు. అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా అగ్నిమాపక అధికారి ప్రభా కర్ మాట్లాడారు. వేసవిలో అగ్ని ప్రమాదాలు జరిగే ఆస్కారం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. అగ్ని ప్రమాదం సంభవిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఫైరింజన్ వచ్చేదాకా ఎదురుచూడకుండా మంటలు ఆర్పే ప్రయత్నం చేయాలని చెప్పారు. అనంతరం రిటైర్డయిన ఉద్యోగులను సన్మానించారు. కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజలింగం, సిబ్బంది సుభాష్, రమేశ్, హుస్సేన్, పిర్దస్ తదితరులు పాల్గొన్నారు.

# 'సమావేశాన్ని అడ్డుకుంటాం'



**ముథోల్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
ముథోల్ మండలంలోని కారేగాం గ్రామంలో సోమవారం భూభారతిపై నిర్వహించే అవగాహన సమావేశాన్ని అడ్డుకుంటామని గ్రామస్తులు తెలిపా రు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. గతేడాది అక్టోబర్లో ఇందిరమ్మ కమిటీ సభ్యులుగా ఏడుగురిని ఎన్నుకున్నట్లు తెలిపారు. శనివారం నిర్వహించిన ఇందిరమ్మ పథకం అవగాహన సదస్సులో కమిటీలోని ఇద్దరు పేర్లకు బదులు కొత్తవారి పేర్లు చేర్చారని ఆరోపించారు. దీనిని నిరసిస్తూ భూభారతి సమావేశానికి హాజరు కానున్న కలెక్టర్ స్పందించి సమస్య పరిష్కరించకుంటే సమావేశాన్ని అడ్డుకుంటామని గ్రామస్తులు తెలిపారు.

# జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం ఇద్దరి మృతి



**నిర్మల్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
అర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ ఏరియాలో 44వ నెంబర్ జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మైనర్ బాలురు మృతి చెందారు. నిర్మల్ వైపు నుండి అతి వేగంగా బైక్ నడుపుతూ ముందుగా వెళుతున్న లారీని ఢీ కొట్టారు. నిర్మల్ పట్టణంలో ఓ కార్యక్రమానికి వెళ్లి తిరిగిస్తుండగా రోడ్డు ప్రమాద ఘటనలో ఆర్మూర్ పట్టణానికి చెందిన ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని అశోక్‌నగర్‌కు చెందిన బంజాఓంకార్(13), ఎంద్రికాయల భానుప్రసాద్ (13) సంఘటన స్థలంలోని ఇద్దరు బాలురు మృత్యువాత పడ్డారు. రోడ్డు ప్రమాద ఘటనలో బైక్‌ను నడుపుతున్న బాంజ విశ్వనాథ్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. రోడ్డు ప్రమాద సంఘటన విషయాన్ని తెలుసుకొని ఆర్మూర్ ఎస్ హెచ్ఓ సత్యనారాయణ గౌడ్, ఎస్సై మహేష్‌లు పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు బాలురను ఆర్మూర్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో గల మార్చురీ గదికి తరలించి, రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ విశ్వనాథ్ ను వైద్యం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. 44 నెంబర్ జాతీయ రహదారిపై రోడ్డు క్రాసింగ్ వద్ద ఈ ప్రమాదం జరగడంతో నిలిచిపోయిన ట్రాఫిక్‌ను ఆర్మూర్ ఎస్‌హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ పోలీస్ సిబ్బందితో కలిసి క్లియర్ చేయించారు. ఈ డివైడర్ క్రాసింగ్ వద్ద వరి పంట ఉత్పత్తులను ఆరబెట్టుకోవద్దని రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని ఎస్‌హెచ్ఓ సత్య నారాయణ రైతులకు సూచించారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్ట వద్దని రైతులను కోరారు.

# పోలీసులమని చెప్పి చైన్ అపహరణ



**లక్ష్మణచాంద, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
పోలీసులమని చెప్పి వాహనాన్ని ఆపి మహిళ బంగారు గొలుసు అపహరించిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. వడ్యాల్ గ్రామానికి చెందిన ఇప్ప (కొత్తూర్) రామవ్వ ఆదివారం మధ్యాహ్నం తమ బంధువుల వివాహ వేడుకలకు హాజరయ్యేందుకు తమ ఇంటిపక్కనున్న భీమేష్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై నిర్మల్ బయలుదేరింది. కనకాపూర్ జాతీయ రహదారిపై ఇద్దరు వ్యక్తులు తాము పోలీసులమని చెప్పి బైకును ఆపారు. ముందు హత్య జరిగిందని, అటువైపు వెళ్లడం సరికాదని మెడలో ఉన్న బంగారు గొలుసు తీసి లోపల పెట్టుకోవాలని సూచించారు. దీంతో సదరు మహిళ మెడలోని 4 తులాల బంగారు గొలుసు తీసి తన పర్సులో పెట్టుకునే క్రమంలో తాము పెట్టి ఇస్తామని చెప్పి తీసుకుని మళ్లీ పర్సు ఇచ్చారు. అనంతరం వారు అక్కడి నుండి జారుకున్నారు. మహిళ పర్సు తీసి చూడగా అందులో చైన్కు బదులు రాళ్లు కనిపించడంతో లబోదిబోమంది. రామవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మాలిక్ రెహమాన్ తెలిపారు.

## ఆటో బోల్తా.. పలువురికి గాయాలు

**ముథోల్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని సాత్పూల్ వంతెన వద్ద ఆటో బోల్తా పడిన ఘటనలో పలువురు గాయాలపాలయ్యారు. స్థానికుల కథనం ప్రకారం.. ఆదివారం సాయంత్రం ముథోల్ వైపు నుంచి ప్యాసింజర్లతో వస్తున్న ఆటో భైంసాలోని సాత్పూల్ వంతెన వద్దకు చేరుకోగానే ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. ఘటనలో ఆటో బోల్తా పడగా, అందులోని ప్రయాణికులు నిజామాబాద్కు చెందిన సుశ్మిత, సతీష్‌కు తీవ్రగాయాలయ్యాయి. కల్లూరుకు చెందిన ఇద్దరు మహిళలు, చిన్నారులకు గాయాలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం అందించడంతో ఏరియాస్పత్రికి తరలించారు.



## నిజాయితీ చాటుకున్న కండక్టర్

**నిర్మల్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
జగిత్యాల నుండి నిర్మల్‌కు ప్రయాణిస్తున్న జగిత్యాల వాసి గుగ్గిల మనోజ్ఞ నిర్మల్ డిపో బస్సులో చేతి పర్సు సీటుపై పెట్టి మరిచిపోయారు. డిపోలో బస్సును అప్పగించేటప్పుడు కండక్టర్ శ్యామలకు పర్సు కనబడింది. డిపో క్లర్క్‌కు అప్పగించారు. అందులో రూ.20వేల విలువ చేసే చెవికమ్మలు ఉన్నాయి. ప్రయాణికురాలిని డిపోకు పిలిపించి డిపో క్లర్క్ శేఖర్ అప్పచెప్పడం జరిగింది. నిజాయితీగా బంగారాన్ని అప్పచెప్పిన కండక్టర్ డ్రైవర్‌లను డిపోమేనేజర్ పండరి అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**ఉట్నూర్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**



రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై మనోహర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని సాలెవాడ(కె) గ్రామానికి చెందిన కోవ ప్రకాశ్ (47), కనక దత్తు ఆదివారం ద్వి చక్ర వాహనంపై ఆదిలాబాద్కు వెళ్తుండగా ఇంద్రవెల్లి నుండి ఉట్నూర్ వైపు వెళ్తున్న బైక్ పులిమడుగు సమీపంలో మూల మలుపు వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కోవ ప్రకాశ్‌కు తీవ్రగాయాలు కావడంతో గమనించిన స్థానికులు 108 ద్వారా ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## గోదావరిలో గుర్తు
## తెలియని మృత దేహం

**ముథోల్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**



గోదావరి నది గంగా హారతి ఘాట్ వద్ద ఆదివారం గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై అజయ్ తెలిపారు. ఎస్సై అజయ్ తెలిపిన వివరాల మేరకు గోదావరి నదిలో మృతదేహం ఉందని సమాచారం మేరకు గజ ఈత గళ్ళ సహాయంతో మృతి దేహాన్ని వెలికి తీశారు. మృతిని వయస్సు 35 సంవత్సరాల వరకు ఉంటుందని, మృతుని శరీరంపై షర్టు ప్యాంటు లేదని పేర్కొన్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బైంసా ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తు న్నట్లు తెలిపారు. ఎవరికైనా వివరాలు తెలిస్తే బాసర పోలీస్ స్టేషన్‌లో లేదా 871265 9540కు ఫోన్ చేయలన్నారు.

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**వాంకిడి, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**
మద్యం తాగవద్దని కుటుంబ సభ్యులు మందలించడంతో మనస్తాపానికి గురై ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం రాత్రి మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఇందాని గ్రామానికి చెందిన చెంద్రి లచ్చుంబాయి చిన్న కుమారుడు చెంద్రి సంతోష్(35) కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. శనివారం తల్లితో పాటు అతని భార్య కల్పన మందలించారు. దీంతో మనస్తాపానికి గురై రాత్రి అందరు పడుకున్న సమయంలో చీరతో ఫ్యానుకు ఉరేసుకున్నాడు. ఆదివారం ఉదయం కుటుంబ సభ్యులు చూసేసరికి ఫ్యాన్ కు వేలాడుతూ కనిపించాడు. మృతుని తల్లి లచ్చుంబాయి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

భూగ్రహాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిమీద ఉంది. వాతావరణ మార్పుల వల్ల అనేక దేశాల్లో నీటి కటకట ఏర్పడుతున్నది. అంతేకాదు, అంటార్కిటికాలో మంచు వేగంగా కరుగుతున్నది. ఈ పరిణామం, యావత్ ప్రపంచానికి ప్రమాద ఘంటికలు మోగితున్నది. సముద్రాల్లో ఆటుపోట్లు ఎక్కువయ్యాయి. వరదలు సంభవిస్తున్నాయి. కొన్ని దేశాల్లో కరువు వచ్చే పరిస్థితులు నెలకొన్నాయి. వాతావరణ మార్పుల ప్రభావం పర్యావరణంపై కూడా పడుతున్నది. ఈ ప్రభావం సృష్టిలోని ప్రతి జీవిపై పడుతున్నది. అంతరించిపోతున్న జాబితాలోకి అనేక జీవులు చేరుతున్నాయి. అంతిమంగా ఆహార భద్రత పెను ముప్పు కూడా పొంచి ఉంది. ఇదంతా వాతావరణ మార్పుల్లో భాగమే అంటున్నారు శాస్త్రవేత్తలు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏడాది 13 మిలియన్ హెక్టార్లకు పైగా అడవులు నాశనం అవుతున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. దాంతో ఏడాదికేడాది అడవుల విస్తీర్ణం తరిగిపోతున్నది. ఫలితంగా పర్యావరణం దెబ్బతింటున్నది. అకాల వర్షా లు, వరదలు ఇవన్నీ పర్యావరణాన్నిధ్వంసం చేస్తున్న ఫలితంగా సంభవిస్తున్న దుష్పరిణామాలే. జీవ వైవిధ్యం దెబ్బతినడం కూడా పర్యావరణానికి ప్రమాదకరంగా పరిణమిస్తున్నది.



# భూగ్రహాన్ని పరిరక్షించుకుందాం

ఎస్. అబ్దుల్ ఖాలిక్

భూగ్రహం ఒక అద్భుతమైన ప్రదేశం. ఈ అనంత విశ్వంలో భూగ్రహానికి ఒక ప్రత్యేకత ఉంది. ఇప్పటి వరకు ఉన్న సమాచారం ప్రకారం జీవం ఉన్న ఏకైక గ్రహం భూమే. అయితే భూమి మీద కేవలం మనుషులే కాదు. జంతువులు, పశు పక్ష్యాదులు కూడా ఉంటాయి. కాగా, అపురూపంగా చూసుకోవాల్సిన అందమైన భూగోళాన్ని మనిషి తన స్వార్థ ప్రయోజనాల కోసం ఆగమాగం చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో భూ గ్రహాన్ని రక్షించుకోవాలన్న ఉద్యమాలు పుట్టాయి. ఇందులో భాగంగా 1970లో అమెరికాలో పర్యావరణ పరిరక్షణ కోసం ఒక భారీ ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శన అప్పట్లో యావత్ అమెరికా సమాజాన్ని కదలించింది. ఈ నేపథ్యంలో 1970 ఏప్రిల్ 22న తొలిసారి ధరిత్రి దినోత్సవం నిర్వహించారు. ఎర్త్ డే ప్రధాన లక్ష్యం పర్యావరణంపై ప్రజల్లో అవగాహన పెంచడం. అలాగే కాలుష్యం, చెట్ల నరికివేత, ప్లాస్టిక్ భూతం ఇటువంటి అన్ని అంశాలపై ప్రజలను అప్రమత్తం చేయడం.

**వాతావరణంలో పెనుమార్పులు**

ప్రపంచ వ్యాప్తంగా వాతావరణంలో అనేక మార్పులు సంభవిస్తున్నాయి. వాతావరణ మార్పుల వల్ల అనేక దేశాల్లో నీటి కటకట ఏర్పడుతున్నది. అంటార్కిటికాలో మంచు వేగంగా కరుగుతున్నది. ఈ పరిణామం, యావత్ ప్రపంచానికి ప్రమాద ఘంటికలు మోగిస్తున్నది. సముద్రాల్లో ఆటుపోట్లు ఎక్కువయ్యాయి. వరదలు సంభవిస్తున్నాయి. కొన్ని దేశాల్లో కరువు వచ్చే పరిస్థితులు నెలకొన్నాయి. వాతావరణ మార్పుల ప్రభావం పర్యావరణంపై కూడా పడుతున్నది. ఈ ప్రభావం సృష్టిలోని ప్రతి జీవిపై పడుతున్నది. అంతరించి పోతున్న జాబితాలోకి అనేక జీవులు చేరుతున్నాయి. అంతిమంగా ఆహార భద్రత పెను ముప్పు కూడా పొంచి ఉంది. ఇదంతా వాతావరణ మార్పుల్లో భాగమే అంటున్నారు శాస్త్రవేత్తలు. వాతావరణ మార్పులు ప్రపంచాన్ని హడలెత్తిస్తున్నాయి. భూతాపం ఎడాపెడా పెరిగిపోతున్నది. ప్రస్తుత పరిస్థితిని జాగ్రత్తగా పరిశీలిస్తే, 50 సంవత్సరాలకు ఒకసారి వచ్చే తీవ్రమైన వడగాడ్పులు, నిప్పులు కురిపించేంతటి ఉష్ణోగ్రతలు ఇకనుంచి పదేళ్లకోసారి వచ్చే అవకాశాలున్నాయి. ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల భూగోళంపై అనేక అనర్థాలు సంభవిస్తున్నాయి. భూగోళంపై అనేక పచ్చటి ప్రదేశాలు, కాలక్రమంలో ఎడారులుగా మారే ప్రమాదం ఉంది. దీనికి అడ్డుకట్ట వేయకపోతే, ఆహార భద్రత ముప్పు కూడా పొంచి ఉంది. చివరకు ప్రజలకు తినడానికి తిండి కూడా దొరకని పరిస్థితులు వచ్చినా ఆశ్చర్యపోనక్కర లేదంటున్నారు. పర్యావరణ పరిరక్షణలో అడవులది కీలక పాత్ర. అయితే పట్టణీకరణ పెరగడంతో అడవుల విస్తీర్ణం తగ్గుతున్నది. ఇది ఏ ఒక్క దేశానికో పరిమితమైన అంశం కాదు. అన్ని దేశాల్లోనూ ఉన్నదే. పట్టణీకరణతో పాటు అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న అనేక ప్రాజెక్టులు అడవుల విస్తీర్ణం తగ్గడానికి కారణమవుతున్నది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏడాది 13 మిలియన్ హెక్టార్లకు పైగా అడవులు నాశనం అవుతున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. దాంతో ఏడాదికేడాది అడవుల విస్తీర్ణం తరిగిపోతున్నది. ఫలితంగా పర్యావరణం దెబ్బతింటున్నది. అకాల వర్షాలు, వరదలు ఇవన్నీ పర్యావరణాన్ని ధ్వంసం చేస్తున్న ఫలితంగా సంభవిస్తున్న దుష్పరిణామాలే. జీవ వైవిధ్యం దెబ్బతినడం కూడా పర్యావరణానికి ప్రమాదకరంగా పరిణమిస్తున్నది. పర్యావరణం దెబ్బతిన్న ప్రభావం... భూతాపం పెరుగుతున్నది. ఈ అన్ని కారణాలతో చివరకు 2050 నాటికి నాలుగింట ఒక వంతు జీవరాశులు అంతరించి పోయే ప్రమాదం ఉందంటున్నారు సైంటిస్టులు.

**ప్రపంచవ్యాప్తంగా నీటి కొరత..**

మనిషి బతకడానికి ఆహారం ఎంత అవసరమో నీరు కూడా అంతే అవసరం. మనిషి ఆరోగ్యంగా బతకడానికి సురక్షిత నీరు మరీ ముఖ్యం. సురక్షిత నీరు అందకపోతే మనుషులు రోగాల పాలవుతారు. ప్రాణాలు కొడిగట్టి పోతాయి. ప్రపంచవ్యాప్తంగా సురక్షిత నీటికి కోట్లాది మంది దూరంగా ఉన్నారు. ప్రపంచ జనాభాలో దాదాపు 26 శాతం మంది సురక్షిత తాగునీటికి నోచుకోవడం లేదని లెక్కలు తేల్చి చెబుతున్నాయి. ఇంతకంటే దారుణం ఇంకేముంటుంది? ఐక్యరాజ్యసమితి లెక్కల ప్రకారం మధ్య ఆఫ్రికా, తూర్పు ఆసియా, దక్షిణ అమెరికాలోని కొన్ని ప్రాంతాలు పర్యావరణ మార్పుల కారణంగా సీజన్ల వారీ నీటి కొరతను ఎదుర్కొంటున్నాయి. పశ్చిమాసియా, సహారా పరీవాహక ప్రాంతాల భవితవ్యం రానున్న రోజుల్లో మరింత దుర్భరం కానుందని నీటి ఎద్దడిపై ఐక్యరాజ్యసమితి తాజా నివేదిక హెచ్చరించింది. నీటి ఎద్దడికి దాదాపుగా ఏ దేశమూ మినహాయింపు కాదు. అయితే నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న జాబితాలో ఆఫ్రికా దేశాలు ముందున్నాయి. ఆఫ్రికాలోని అనేక దేశాల్లో ఇప్పటికీ సురక్షిత మంచినీరు ప్రజలకు అందడం లేదు. అభివృద్ధిలో వెనకబడిన దేశాల్లో నీటి కొరత తీవ్రంగా ఉందని లెక్కలు చెబుతున్నాయి.

**అంతరించిపోతున్న అనేక జీవజాతులు..**

ప్రపంచ వ్యాప్తంగా ఇటీవలి కాలంలో అనేక జీవజాతులు అంతరిస్తున్నాయి. ఇలా అంతరించిపోయే జాబితాలో ఏనుగులు, పులులు, కొన్ని రకాల కోతులు కూడా ఉన్నాయి. గత 50 ఏళ్లుగా అనేక రకాల వన్యప్రాణుల సంఖ్య కూడా బాగా తగ్గింది. చైనీస్ సాల మండర్స్ కూడా ఈ జాబితాలో ఉంది. సాలమండర్స్ మాంసం కోసం ఇటీవలి కాలంలో వేట ఎక్కువైంది. దాంతో చైనీస్ సాలమండర్స్ సంఖ్య గణనీయంగా తగ్గిపోతున్నది. వీటితోపాటు అంతరించిపోయే జాబితాలో మరికొన్ని జీవ జాతుల పేర్లు కూడా ఉన్నాయి. ఇందులో అమూర్ చిరుత ముఖ్యమైనది. అమూర్.. ఇదొక అరుదైన చిరుత. తూర్పు రష్యా అడవులను ఆవాసాలుగా చేసుకుని అమూర్ చిరుతలు బతుకుతుంటాయి. అమూర్ చిరుత చర్మానికి మార్కెట్‌లో డిమాండ్ ఉంది. దాంతో వేటగాళ్లు వీటిని ఎడాపెడా చంపేస్తున్నారు. ఈ జాబితాలో ఉన్న మరో జీవి.. నల్లటి ఖడ్గమృగం. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఇవి కేవలం ఐదు వేలు మాత్రమే ఉన్నాయి. వీటి కొమ్ములను అక్రమ రవాణా చేసి వేటగాళ్లు కోట్లు సంపాదిస్తున్నారు. ఈ జంతువులు అంతరించిపోవడానికి కారణం కూడా వేటగాళ్లే. బోర్నియన్ ఒరాంగుటన్.. అంతరించిపోతున్న జాబితాలో ఉన్న మరో జీవి ఇది. ఆగ్నేయాసియా దేశాల్లో ఇవి ఎక్కువగా కనిపిస్తుంటాయి. సుమత్రా ఏనుగులు.. ప్రమాదపు అంచుల్లో ఉన్న జీవజాతుల్లో ఇదొకటి. బోర్నియో, సుమత్రా దీవుల్లో అడవుల నరికివేత కారణంగా సుమత్రా ఏనుగులు అంతరిస్తున్నాయి. వీటి సంఖ్య ప్రపంచ వ్యాప్తంగా 1500కు మించదు. వీటితో పాటు గతంలో మనం ప్రతిరోజూ చూసే పిచ్చుకలు కూడా అంతరించిపోతున్నాయి. మన పెద్దవాళ్ల జ్ఞాపకాల్లో పిచ్చుకలు తప్పకుండా ఉంటాయి. ఒకప్పుడు ఆకాశం వైపు చూస్తే గాల్లో ఎగిరే పిచ్చుకలు కనిపించేవి. పల్లెల్లో, పంటచేలల్లో, ధాన్యపు రాశుల చుట్టూ పిచ్చుకలు బాగా సందడి చేసేవి. ఇప్పుడు ఆ పిచ్చుకలూ లేవు అలాగే ఆ సందడీ లేదు. పిచ్చుకలు మాయమవుతున్నాయి. పరిమితికి మించిన సెల్ తరంగాల రేడియేషన్ కారణంగా పిచ్చుకలు అంతరించిపోతున్నట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. పిచ్చుకలు సహజంగా మిడతలకు శత్రువులు. ప్రకృతిలో పిచ్చుకలు కనుమరుగు కావడంతో మిడతల దండు రెచ్చిపోతున్నది. మానవాళిని అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అనేక సదుపాయాలను అందుబాటులోకి మన ముంగిటకు తెస్తున్న విషయాన్ని ఎవరూ కాదనరు. అయితే మోడర్న్ టెక్నాలజీ మరోకోణంలో దుష్ఫలితాలకు దారి తీస్తున్నది. ప్రస్తుతం భూమి మీద సజీవంగా ఉన్న జీవ జాతులు కేవలం కోటిన్నర లక్షలే అంటున్నారు శాస్త్రవేత్తలు. ఒక చెట్టును నరికితే ఆ ప్రభావం అనేక పక్షులు, జంతువులపై ఉంటుంది.



రేపు ధరిత్రి దినోత్సవం

---

(ప్రభాత సమాచారం, హెల్త్ డెస్క్)

ఏటా డయాబెటిస్ కేసులు పెరుగుతున్నాయి. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా చాలామంది ఈ వ్యాధి బారిన పడుతున్నారు. దేశంలో 10 కోట్లకు పైగా మధుమేహ బాధితులు ఉన్నారని పలు అధ్యయనాలు పేర్కొంటున్నాయి. ఇక ఒక్కసారి డయాబెటిస్ ఎటాక్ అయ్యిందంటే జీవనశైలిలో ఎన్నో మార్పులు చేసుకోవాల్సి వస్తుంది. అయితే ఈ వ్యాధి విషయంలో అతి పెద్ద సమస్య, దీని లక్షణాలు ఆలస్యంగా గుర్తించడమేనట. అయితే ఉదయం నిద్రలేచిన తర్వాత కొన్ని రకాల లక్షణాలు కనిపిస్తే అలర్ట్ కావాల్సిందే అని నిపుణులు అంటున్నారు. అవేంటో ఇప్పుడు చూద్దాం.

డయాబెటిస్

# లక్షణాలు ఉన్నాయా..?





## ▸▸ అయితే అలర్ట్‌గా ఉండాల్సిందే

**అంటువ్యాధిలా డయాబెటిస్ :** ప్రజల జీవనశైలిలో మార్పులతో పాటు ఫ్రైడ్, జంక్ ఫుడ్ నిత్య జీవితంలో భాగమైంది. దీంతో పాటు మద్యం అలవాటు పెరిగిపోతోంది. వేళకు నిద్ర పోకపోవడం, ఆలస్యంగా మేల్కోవడం కూడా టైప్-2 డయాబెటిస్ పెరగడానికి కారణమవుతోంది. ప్రస్తుతం దేశంలో డయాబెటిస్ అనే వ్యాధి ఒక అంటువ్యాధిలాగా వ్యాపిస్తోంది.

**మీలో ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా? :** ఉదయం నిద్ర లేచిన సమయంలో కొన్ని లక్షణాలు కనిపిస్తే అస్సలు నిర్లక్ష్యం చేయొద్దని డాక్టర్ అజిత్ చెబుతున్నారు. ముఖ్యంగా ఉదయం నిద్ర లేచిన అనంతరం అలసటగా ఉన్నట్లు అనిపించినా, తరచూ మూత్ర విసర్జన చేయాల్సి వచ్చిన నిర్లక్ష్యం చేయవద్దని సూచిస్తున్నారు. వీటితో పాటు గొంతు ఎండిపోవడం, అకస్మాత్తుగా ఆకలి పెరగడం లేదా తగ్గడం డయాబెటిస్ లక్షణాలు కావచ్చునని పేర్కొన్నారు. వీటిని ఏ మాత్రం నిర్లక్ష్యం చేయవద్దని తెలియజేస్తున్నారు. ఒకవేళ ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని, అనంతరం దానికి తగినట్లుగా వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని సూచిస్తున్నారు.

**మధుమేహాన్ని ఎలా నివారించాలి :** ఒకవేళ డయాబెటిస్ వచ్చినా రోజూ కనీసం అరగంట పాటు వ్యాయామం చేయడం వల్ల ఈ సమస్యను అదుపులో ఉంచుకోవచ్చునని డాక్టర్ అజిత్ జైన్ పేర్కొంటున్నారు. దీంతో పాటు రోజూ గంటపాటు ఉదయం లేదా సాయంత్రం వాకింగ్ చేయాలని సూచిస్తున్నారు. అంతే కాకుండా మీరు తీసుకునే ఆహారంలో చక్కెర, ఉప్పు మొత్తాన్ని తగినపాళ్లలో ఉండేలా చూసుకోవాలని, ప్రతిరోజు కనీసం 8 గంటలు ప్రశాంతంగా నిద్రపోవాలని చెబుతున్నారు. అలాగే ఫాస్టుఫుడ్, సాఫ్ట్ డ్రింక్స్ ,స్వీట్లు లాంటి వాటికి ఎంత దూరంగా ఉండే అంత మంచిదని డాక్టర్ అజిత్ జైన్ సూచించారు.

> టైప్-1 డయాబెటిస్ జన్యుపరమైన కారణాల వల్ల, టైప్-2 డయాబెటిస్ సరైన ఆహారపు అలవాట్లు పాటించకపోవడం వల్ల వస్తుంది. గతంలో 50 సంవత్సరాల తరవాత టైప్-2 డయాబెటిస్ వచ్చేది కానీ, ప్రస్తుతం 25 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు వారు కూడా దీని బారిన పడుతున్నారు. ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పులు డయాబెటిస్ సమస్యకు ప్రధాన కారణం.
>
> **బి.డాక్టర్ అజిత్ జైన్,**
> రాజీవ్ గాంధీ హాస్పిటల్ అసోసియేట్ ప్రొఫెసర్, ఢిల్లీ





## రాఖీ భాయ్ 'రామాయణ' లేటెస్ట్ అప్‌డేట్స్ ..

పాన్ ఇండియా స్టార్ యశ్ ప్రస్తుతం రెండు భారీ ప్రాజెక్టులను నిర్మిస్తున్నారు. అందులో ఒకటి 'టాక్సిక్' కాగా, మరొకటి 'రామాయణ'. ఈ రెండు సినిమాలపై ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి.నితేశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రామాయణ' సినిమా రెండు భాగాలుగా తెరకెక్కుతోంది. ఇందులో రాముడిగా రణ్‌బీర్ కపూర్ , సీతగా సాయిపల్లవి నటిస్తుండగా, కీలకమైన రావణుడు పాత్రలో యశ్ కనిపించనున్నారు. ప్రస్తుతం మొదటి భాగం చిత్రీకరణ తుది దశకు చేరుకున్న నేపథ్యంలో, రెండో భాగానికి సంబంధించిన విశేషాలు బయటకు వచ్చాయి. తాజా సమాచారం ప్రకారం, 'రామాయణ: పార్ట్ 2' షూటింగ్ ఈ సంవత్సరం మే నెలాఖరు నుంచి ప్రారంభం కానుంది. మొదటి షెడ్యూల్ లో అశోకవనం ఎపిసోడ్స్‌ను చిత్రీకరించనుండగా, జూన్ నుంచి రణ్‌బీర్ పై రాముని పాత్రకు సంబంధించిన కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నట్లు తెలుస్తోంది.అంతేకాకుండా, సీతా రాముల మధ్య అనుబంధాన్ని చూపించే రెండు పాటలు కూడా ఈ షెడ్యూల్‌లోనే తెరకెక్కించనున్నారు. తొలి భాగం వచ్చే సంవత్సరం దీపావళి (2026) సందర్భంగా విడుదల కానుండగా, రెండో భాగం విడుదలను 2027 దీపావళికి ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం.ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో బారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.



## పూజా అది కూడా కవర్ చేస్తుందా?

2023 ముందు వరకు పూజా హెగ్డే తెలుగులో స్టార్ హీరోయిన్. కానీ ఆ తర్వాత అమ్మడు నుంచి ఒక్క సినిమా కూడా వచ్చింది లేదు. వరుస ఫ్లాపులతో పాటూ, ఆ టైమ్ లో పూజా కన్ను బాలీవుడ్ పై ఉండటం వల్ల ఇక్కడ ఫోకస్ చేయలేదు. దీంతో తెలుగులో ఆఫర్లు తగ్గిపోయాయి. రీజన్స్ ఏవైనా కానీ దాదాపు మూడేళ్లు పూజా టాలీవుడ్ కు దూరమైంది.మూడేళ్లు సౌత్ లో గ్యాప్ తీసుకున్న పూజా కెరీర్ ఇప్పుడు కొత్త మలుపు తిరిగింది. పూజా హీరోయిన్ గా సూర్య తో చేసిన రెట్రో సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకు రానుంది. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా పలు భాషల్లో రిలీజవుతుంది. ఎప్పటిలాగా గ్లామర్ రోల్ లో కాకుండా ఈసారి పూజా డీ గ్లామర్ రోల్ లో కనిపించనుందని రెట్రో పోస్టర్లు, టీజర్, ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతుంది. రజినీకాంత్, లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వస్తోన్న కూలీలో పూజా స్పెషల్ సాంగ్ చేస్తున్న విషయం తెలిసిందే. వీటితో పాటూ తెలుగులో రీసెంట్ గా ఓ లవ్ స్టోరీకి సైన్ చేసిన విషయాన్ని కూడా పూజా అనౌన్స్ చేసింది.హీరో, డైరెక్టర్ ఎవరనేది చెప్పలేదు కానీ తెలుగులో సినిమా చేస్తున్న విషయాన్ని మాత్రం పూజా బయటకు చెప్పింది. పూజా తెలుగు సినిమాకు సైన్ చేయడంపై ఆమె ఫ్యాన్స్ ఫుల్ హ్యాపీగా ఉన్న నేపథ్యంలో ఇప్పుడు పూజా కిచ్చా సుదీప్ తో ఓ సినిమా చేయబోతుందని వార్తలు వినిపిస్తున్నాయి. అనూప్ భండారీ దర్శకత్వంలో సుదీప్ చేయబోతున్న బిల్లా రంగా బాషా అనే సినిమాలో పూజా హెగ్డే నటించబోతుందని వార్తలు జోరుగా వస్తున్నాయి.హిస్టారికల్ ఫిక్షన్ గా రూపొందనున్న ఈ సినిమాలో పూజా నటిస్తే ఇదే తన కన్నడ డెబ్యూ సినిమా అవుతుంది. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన పూజా ఇప్పుడు కన్నడ లో కూడా ఎంట్రీ ఇచ్చేస్తే సౌత్ మొత్తాన్ని కవర్ చేసినట్టు అవుతుంది. అయితే దీనిపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన వచ్చింది లేదు.

## 'నికితా రాయ్' వచ్చేది ఆ రోజే

'కాకుడా' సినిమాతో గతేడాది సినీ ప్రియులను మెప్పించిన కథానాయిక సోనాక్షి సిన్హా. ఇప్పుడామె మరో చిత్రంతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ఆమె ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'నికితా రాయ్'. సైకలాజికల్ థ్రిల్లర్ నేపథ్యంలో కుష్ సిన్హా తెరకెక్కించారు. విక్కీ భగ్నానీ నిర్మించారు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించింది చిత్రబృందం. ఈ చిత్రం మే 30న ప్రేక్షకుల ముందుకు రానుందని తెలుపుతూ సామాజిక మాధ్యమాల వేదికగా ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ను పంచుకుంది. ఇందులో శక్తిమంతమైన పాత్రలో కనిపించి సినీ ప్రియులను ఆకట్టుకోనుంది సోనాక్షి. అర్జున్ రాంపాల్, పరేశ్ రావల్, సుహైల్ నయ్యర్ తదితరులు కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉంది.



# అధికారిక స్మరణం..

ఇంద్రవెల్లి అమరుల త్యాగాలను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి తొలిసారిగా సభను అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం మండలంలోని హిరాపూర్ గ్రామ సమీపంలో ఉన్న అమరవీరుల స్మారక స్థూపం వద్ద అసువులు బాసిన అమరవీరులకు ప్రజాప్రతినిధులతో కలిసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ మేరకు ఇంద్రవెల్లి అమరవీరుల కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల విలువ గల ట్రైకర్ యూనిట్లను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అమరవీరుల సంస్మరణ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.













ఇంద్రవెల్లి సభలో ప్రసంగిస్తున్న మంత్రి సీతక్క



ప్రసంగిస్తున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి సీతక్క, ఎంపీ, నగేష్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఎమ్మెల్సీ విఠల్ తదితరులు





# నార్నూర్ బ్లాక్ అస్పిరేషనల్ అవార్డుకు ఎంపికైన కలెక్టర్



**ఆదిలాబాద్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

ఏప్రిల్ 21 సివిల్ సర్వీసెస్ డే సందర్భంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అవార్డు అందుకోనున్నారు. జిల్లా అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమంలో భాగంగా నార్నూర్ బ్లాక్ అస్పిరేషనల్ ప్రోగ్రాం 2024కు గాను జిల్లా కలెక్టర్ ఈ అవార్డుకు ఎంపికయ్యారు. అయితే ప్రధానమంత్రి ప్రజాస్వామ్య పరిపాలన ఉత్తమ పురస్కారం 2024లో నార్నూర్ బ్లాక్ దేశంలో టాప్ 5లో ఎంపికైంది. ఇది తెలంగాణ రాష్ట్రానికి గొప్ప గుర్తింపును తీసుకువచ్చింది. దేశంలో 426 అస్పిరేషనల్ బ్లాకులలో నార్నూర్ అద్భుతమైన విజయాలను ప్రదర్శించి టాప్ 5లో గుర్తింపును సాధించింది. ఏప్రిల్ 2022 నుంచి డిసెంబర్ 2024 వరకు చేపట్టిన ముఖ్యమైన అభివృద్ధి పనులపై ఇది మదింపు చేస్తుంది. ఈ అవార్డు ప్రధానంగా ఆరోగ్యం, పోషణ, విద్య, వ్యవసాయం, సామాజిక అభివృద్ధి, మౌలిక వసతులలో కొలిచే పురోగతి పై దృష్టి పెట్టింది, అన్ని 5 ప్రధాన అంశాల్లో సమగ్ర అభివృద్ధి సాధించినందుకు నార్నూర్ ప్రత్యేకంగా గుర్తించబడింది. కాగా దీనిపై జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**■ ప్రధాని చేతుల మీదుగా అవార్డు అందుకోనున్న ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా**

మాట్లాడుతూ జిల్లాలోని నార్నూర్ బ్లాక్ లో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ విభాగాల్లో అధికారయంత్రాంగంతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలలో ప్రజా ప్రతినిధులు తమ వంతు సహకారం అందించడం వల్లే ఈ అవార్డు దక్కిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లోనూ ఇలాంటి అవార్డులు అందు కునేందుకు గాను అధికార యంత్రాంగంతో పాటు ప్రజా ప్రతినిధులు అభివృద్ధి సంక్షేమ పథకాలకు తమ పూర్తి సహకారాన్ని అందించాలని ఆయన ఆకాంక్షించారు.



**చారిత్రక నేపథ్యం కలిగిన నిర్మల్ పట్టణాన్ని**

# పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం

**టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**

**నిర్మల్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

చారిత్రక నేపథ్యం కలిగిన నిర్మల్ పట్టణాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని బంగల్ చెరువు, బత్తీఘడ్, శ్యామ్‌గడ్ తదితర పర్యాటక ప్రాంతాలను ఆదివారం ఆయన సందర్శించారు. పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు నిర్మలపట్టణంలో చాలా ప్రాంతాలున్నాయని తెలిపారు. పలు ప్రాంతాల్లో త్వరలోనే అభివృద్ధి పనులు చేపడతామని ఆయన పేర్కొన్నారు. రమేశ్ రెడ్డి వెంట నిర్మల్, కరీంనగర్ గ్రంథాలయ సంస్థల చైర్మన్లు అర్జుమంద్ అలీ, సత్తు మల్లేశ్, నిర్మల్ మున్సిపల్ మాజీ చైర్మన్ అప్పాల గణేశ్ చక్రవర్తి, సంబంధిత శాఖ అధికారులు, తదితరులున్నారు.

# గురజాల కిడ్నీ బాధితులపై ఆరోగ్యశాఖ ఫోకస్

- ఊరంతా వేధిస్తున్న వ్యాధులు
- రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఆదేశాలతో గ్రామంలో నిమ్స్ వైద్యుల హెల్త్ క్యాంపు



**బెల్లంపల్లి, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

కిడ్నీ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం మాలగురిజాల గ్రామంపై రాష్ట్ర ఆరోగ్య శాఖ దృష్టి సారించింది. గ్రామంలో క్రమంగా కిడ్నీ వ్యాధిగ్రస్తుల సంఖ్య క్రమంగా పెరిగిపోతున్నది. గడిచిన ఐదేళ్లలో ఇలాంటి వ్యాధితో 25 మంది చనిపోగా ప్రస్తుతం మరో 40 మంది వరకు బాధపడుతూ బతుకీడుస్తున్నారు. ఈ దయనీయ పరిస్థితిపై మీడియాలో వచ్చిన కథనాలపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పందించారు. మంత్రి ఆదేశాలతో తాజాగా గ్రామంలో నిమ్స్ నుంచి వెళ్లిన స్పెషలిస్ట్ డాక్టర్ల బృందం మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసింది. ఇంటింటికీ తిరిగి, వైద్య పరీక్షల కోసం రక్త, మూత్ర నమూనాలు సేకరిస్తున్నారు. కిడ్నీ, ఇతర జబ్బులతో బాధపడుతున్న వారికి అవసరమైన మందుకు వైద్య బృందం అంద జేస్తోంది. కాగా వ్యవసాయం, కూలి పని చేసుకుని జీవించే తమ కుటుంబాలను కిడ్నీ వ్యాధులు ఛిద్రం చేస్తున్నాయని, వ్యాధి కారణంగా నెలలో ఒకటి, రెండుసార్లు డయాలసిస్ చేయించుకో వాల్సి రావడంతో ఆర్థికంగా కుంగిపోతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రంగంలోకి దిగి హెల్త్ క్యాంపులు నిర్వహిస్తోంది.



# క్రీడాకారులకు సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం చేయొద్దు

**ఆదిలాబాద్ పట్టణంలోని స్పోర్ట్స్ స్కూల్‌ను సందర్శించిన రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేనారెడ్డి**

**ఆదిలాబాద్, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను గుర్తించి క్రీడల్లో వారిని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అందుకు స్పోర్ట్స్ పాఠశాలలో సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం చేయొద్దని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయన ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలోని స్పోర్ట్స్ స్కూల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా స్కూల్లో ఉన్న సమస్యలను స్వయంగా డి.వై.ఎస్.ఓ వెంకటేశ్వర్లును అడిగి తెలుసుకున్నారు. స్పోర్ట్స్ పాఠశాలలోని విద్యార్థులకు వివిధమైన ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్య త అధికారులపై ఉందని, ఆ దిశగా వారికి సౌకర్యాలు కల్పించడంలో వెనకడుగు వేయొద్దన్నారు. స్కూల్‌లో కావలసిన సౌకర్యాల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవిస్తానని చైర్మన్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి, జైనథ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విలాస్ పటేల్, యువజన కాంగ్రెస్ బేల మండల అధ్యక్షుడు గోడే అవినాష్, కిసాన్ కాంగ్రెస్ బేల మండల అధ్యక్షుడు గాన్ శ్యామ్ తదితరులున్నారు.



# క్రీడాకారులకు పుట్టినిల్లు బెల్లంపల్లి

**బెల్లంపల్లి, ఏప్రిల్ 20 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి పట్టణం అంటేనే రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడాకారులకు పుట్టి నిల్లు అని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ అన్నారు. ఆదివారం పట్టణం తిలక్ స్టేడియంలో అడిచర్ల మహేష్ స్మారక సీజన్ 11 నియోజక వర్గ స్థాయి క్రికెట్ పోటీలను ఏసీపీ రవికుమార్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టిల్ ఫోటోగ్రాఫర్ అడిచర్ల మహేష్ పట్టణంలో ఎంతో నైపుణ్యం గల ఫోటో గ్రాఫర్ అన్నారు. ఆయన స్మారకార్థం ఇక్కడ క్రికెట్ పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్క క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. గెలుపోటములను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఈ పోటీలు ఈనెల 27వ తేదీ వరకు లీగ్ దిశగా కొనసాగుతాయన్నారు. 16 జట్లు ఈపోటీలకు హాజరయ్యాయన్నారు. బెల్లంపల్లి వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ దేవయ్య, తాండూర్ ఇన్స్ పెక్టర్ కుమార స్వామి, వన్ టౌన్ ఎస్సై నరేష్, ఆర్గనైజర్లు అడిచర్ల హరీష్,అడిచర్ల శివ, సుద్దాల వంశీకృష్ణ, క్రీడాకారులు పాల్గొన్నారు. కాగా పది ఓవర్లు గల మ్యాచ్‌లో మొదట భవిత ఛాంపియన్స్ (బెల్లంపల్లి) గుడిపేట టైటాన్స్ జట్లు తలపడ్డాయి.



విలేకరులు కావలెను

ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.

• ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి •

9440977660, 9110718194

PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY